
# దివ్యాంగుల సంక్షేమానికి
# కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నది

## ఈనెల 11న దివ్యాంగుల దరఖాస్తు స్వీకరణ..

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్ :
సమాజంలో నిర్లక్ష్యానికి నిర్లక్ష్యానికి గురవుతున్న దివ్యాంగులను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్ అన్నారు. గురువారం సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని సీతాఫల్మండి నామాలు గుండులో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ద్వారా నేతృత్వంలో దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు మరియు సహాయ పరికరాలు ఉచితంగా అందించడానికి అర్హులైన వ్యక్తులను గుర్తించే శిబిరాన్ని ఈనెల 11వ తేదీన నామాల గుండులో ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా పరికరాలు అందజేయనున్నట్లు తెలిపారు. చేతి కర్రలు, వాకర్లు, మూడు కాళ్ల చేతి కర్రలు, నాలుగు కాళ్ల చేతి కర్రలు, చంక కర్రలు, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, కృత్రిమ దంతాలు, కృత్రిమ కాళ్లు చేతులు, గ్రుడ్డివారికి మొబైల్ ఫోన్ వంటి పరికరాలను అందజేయనున్నట్టు తెలిపారు. అర్హులైన వారు తమ



పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని, అర్హులైన వారికి మూడు నెలల లోపు పరికరాలను అందజేయనున్నట్టు ఆయన తెలిపారు. అర్హులకు గుర్తింపు అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నేతృత్వంలో ఈ పరికరాలను అందజేయనున్నట్టు తెలిపారు. వికలాంగుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తప్పనిసరిగా దరఖాస్తుకు జత చేయాలనే తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని అర్హులైన వారందరూ సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఈనెల 11వ తేదీన సీతాఫల్మండి డివిజన్ నామాలగుండు బి ఎస్ ఆర్ గార్డెన్ లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయి అన్నారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, సికింద్రాబాద్ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, నాయకులు కనకట్ల హరి, ప్రభు గుప్తా, వెంకటేష్ గౌడ్, దత్తు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# యూసుఫ్ గూడా డివిజన్‌లో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాగంటి వజ్రనాథ్

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



యూసుఫ్ గూడా డివిజన్ (జూబ్లీహిల్స్ నియోజక వర్గం)లోని ఎల్ ఎన్ నగర్, ప్రగతినగర్‌లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాళ్లతో బుధవారం సాయంత్రం జరిగిన సమావేశం లో మాగంటి వజ్రనాథ్ పాల్గొన్నారు వజ్రనాథ్ మాట్లాడుతూ ఇంత తొందరగా మన అన్న మాగంటి గోపినాథ్ మన మధ్యలో నుండి దూరమవుతాడు అని నేను,మీరు అనుకోలేదు అని అన్నారు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్(7)లలో నేను అన్న మాగంటి గోపినాథ్ తో తిరిగానని అన్నారు. యూసుఫ్ గూడా డివిజన్ లోనీ సమస్యలను తన దృష్టి కి తీసుకొని వస్తె నేను సంబంధిత అధికారుల కు తెలియచేసి వారి చే పరిష్కరింపచేసేల కృషి చేస్తాను అని అన్నారు మీ అందరి మద్దతు కావాలని అన్నారు నా అన్న,మీ అందరి అన్న మాగంటి గోపినాథ్ ఆశయాలను కోససాగిస్తాను అని అన్నారు కార్య కర్తలకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో చిన్నా యాదవ్, నవీన్ పోగుల, సళ్ళా శ్రీనివాస్ యాదవ్, సళ్ళా కుమార్ యాదవ్, పొన్నూరు మురళికృష్ణరావు(చంటిగా పిలవబడే), బసవరాజు, వెల్డింగ్ శ్రీను, పెరుక రవి( మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షులు),కె,నాగరాజు, ప్రసాద్ చౌదరి, శ్రీనివాసరెడ్డి(హైలం కాలనీ) రవి గౌడ్,నాగ, మహిళా నాయకురాళ్లు రమాదేవి, అమ్మాజి, నాగమణి, అరుణ, కళ్యాణి, నూర్జహాన్, ఇంద్రాణి (యూసుఫ్ గూడా బస్తి) మాధవి(సాయిరామ్ స్కూల్ గల్లిలో ఉంటున్న) పాల్గొన్నారు.

# అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం

**నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కుకోసం 790 ఎకరాల స్థల సేకరణ**

**హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ**

**మంచినీటి సరఫరాకు రూ.10వేల కోట్ల రుణాల సమీకరణ**

**ధాన్యం పాత బకాయిల చెల్లింపులకు రూ. 672 కోట్లు విడుదల**

**ఎపి కబినేటీ నిర్ణయాలు మీడియాకు వెల్లడించిన మంత్రి పార్థసారథి**

**అమరావతి,జూలై9:**
ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు-, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు, సరిహద్దుల విస్తరణ తదితర నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. బుధవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అమరావతిలో వరల్డ్ ఎకానమీ ఫోరం నిర్మాణ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. కుళాయి నీరు అందించేందుకు రూ.10వేల కోట్ల రుణాల సమీకరణకు క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు ద్వారా రూ.4వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని భావిస్తున్నాం. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు అదనంగా 790 ఎకరాల స్థల సేకరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ స్పేస్ పాలసీ 2025-30కి మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. వైకాపా ప్రభుత్వం గ్రీన్‌ట్యాక్స్‌ను దారుణంగా పెంచింది. దాన్ని రూ.3వేల వరకు తగ్గించాం అని పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి కేబినెట్ తీపి కబురు చెప్పింది. ధాన్యం పాత బకాయిలు రూ.1000 కోట్లలో రూ. 672 కోట్ల నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ నగదును 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ నిధులు రైతుల ఖాతాల్లో వేసే బాధ్యతను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి ప్రభుత్వం అప్పగించింది. అందుకోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రజా పంపిణీ అవసరాల కోసం పౌరసరఫరాల సంస్థ ద్వారా గత రబీ సీజన్‌లో ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించింది. ఆ క్రమంలో మద్దతు ధరను రైతుల ఖాతాల్లో జమ చేయడంలో జాప్యం జరిగింది. దీంతో రైతులు ఆందోళన చెందారు. ఈ నేపథ్యంలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) నుంచి ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా రూ.1,000 కోట్లు- రుణం తీసుకోవడానికి అనుమతిస్తూ జులై 4వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులు వచ్చిన వెంటనే ధాన్యం బకాయిలను రైతుల ఖాతాల్లో జమ చేసేలా పౌరసరఫరాల సంస్థ అధికారులు చర్యలు చేపట్టనున్నారు. దీంతో ఈ వారంలోనే రైతుల ఖాతాల్లో ఈ ధాన్యం బకాయిల సొమ్ము జమ కానుందని తెలుస్తుంది. మరోవైపు ఈ రోజు ఉదయం రాజధాని అమరావతిలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ఇదే అంశంపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. రైతులకు ధాన్యం కొనుగోళ్ల బకాయిలు రూ.672కోట్లు- విడుదలకు మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ నిర్ణయం ద్వారా దాదాపు 32 వేల మంది రైతులకు ఈ నిధులు మంజూరు ద్వారా లబ్ది చేకూరుతోందన్నారు. 24 గంటల్లో రైతుల ఖాతాల్లో పెండింగ్ బకాయిలు జమ చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు.

# మున్సిపల్ కార్మికులకు 26 వేల వేతనం చెల్లించాలి

## - ప్రజా సంఘాల నాయకులు టీ. సాయి శేషగిరి రావు

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



దేశంలోని మొత్తం 11 కేంద్ర కార్మిక సంఘాలు కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పిలుపునిచ్చిన సమ్మెలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున జిహెచ్ఎంసి కార్మికులు జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ ముందు జరిగిన సమ్మెలో పాల్గొన్నారు, ప్రజా సంఘాల నాయకులు టి .సాయి శేషగిరిరావు, ఆయన మాట్లాడుతూ వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, మున్సిపల్ కార్మికులకు వెంటనే 26 వేల వేతనం చెల్లించాలని, వారి నంద రీ ని పర్మినెంట్ చేయాలని, ఇందిరమ్మ ఇల్లు ,రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని ,మున్సిపల్ కార్మికులపై అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను పెద్ద ఎత్తున అమలు చేయబోతున్న దని, వాటిని వెంటనే వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోరబండ రహమత్ నగర్ డివిజన్ ల నుంచి పెద్ద ఎత్తున కార్మికులు ముఖ్యంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు .సిఐటియు నాయకులు నగేష్ ,మద్దిలేటి, ఉప్పలయ్య, లింగం, పెంటయ్య, రాజు ,వెంకటేష్ ,శేఖర్, శ్రీను, మల్లేష్ ,తులసి బాయి ,లక్ష్మి, ఎల్లమ్మ ,బాలమ్మ, లక్ష్మమ్మ, అలివేలు ,అనిత, లక్ష్మి, కృష్ణవేణి, యాదమ్మ, నాగలక్ష్మి, సుకన్య, నాగమణి, సుగుణ, మల్లమ్మ, జానకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన కోరని రాజ్ కుమార్

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :



రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసురి ధనసరి అనసూయ (సీతక్క) పుట్టినరోజు పురస్కరించుకొని పెద్ద ఎత్తున ఆమె శ్రేయోభిలాషులు అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సామాన్య ప్రజల నుండి ఉన్నత శ్రేణి రాజకీయ నాయకులు వరకు ఎంతో గుర్తింపు అభిమానం సంపాదించుకున్న మంత్రి సీతక్క పుట్టినరోజును ఆమెకు శుభాకాంక్షలు తెలియజేయడం ద్వారా ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో బుద్వేల్, రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ కోరని రాజ్ కుమార్ మంత్రి సీతక్కను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పుష్పగుచ్ఛం, పెన్సిల్ తో గీచిన సీతక్క చిత్ర పటాన్ని అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సీతక్క మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి సామాన్య ప్రజలకు అండగా నిలవాలని కోరని రాజ్ కుమార్ ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# రొట్టెను స్వీకరించిన డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :




ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు(జిల్లా) బారా షాహిద్ దర్గా దగ్గర గల పవిత్ర స్వర్ణల చెరువులో ఆరోగ్య రొట్టెను భక్తితో నమస్కరించి స్వీకరించారు మాజీ శాసనసభ్యురాలు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పోరేషన్ చైర్మెన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి ఈ సందర్భంగా ఉండవల్లి శ్రీదేవి మాట్లా డుతూ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు ఈకార్యక్రమంలో జిల్లాకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# అన్న ఆశయాలను కొనసాగిస్తా..

## శ్రీరామ్‌నగర్‌లో జరిగిన సంతాప సభలో మాగంటి వజ్రనాథ్

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



దివంగత నేత మాజీ ఎం ఎల్ ఏ.మాగంటి గోపినాథ్ చిత్ర పటానికి ఘన నివాలులు అర్పిస్తూ గోపన్న ఆశయాలను కోససాగిస్తాను అని జూబ్లీహిల్స్ నియోజక వర్గం రహ మత్ నగర్ డివిజన్ శ్రీ రామ్ నగర్ లో బి .ఆర్ .యస్. పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్య జరిగిన సంతాప సభలో మాగంటి వజ్రనాథ్ అన్నారు ఈ సంతాప సభకు తల్లి మహానంద కుమారి హాజరు అయ్యి కొడుకు వజ్రానంద్ తో కలిసి మాగంటి చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్య క్రమం లో మాగంటి వజ్రనాథ్ కుమార్తె అనూష మాగంటి హాజరు అయ్యి బాబాయి చిత్ర పటానికి పూలు వేసి వారితో తనకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ప్రహ్లాద్ ( బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు), సదానంద సిద్దార్థ్,గోపీచంద్( శ్రీ రామ్ నగర్), భరత్, మహిళా నాయకురాళ్లు అరుణ,శేషమ్మ, కనికిర( వినాయక్ నగర్),ఆరతి, లతా పాల్గొన్నారు డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాళ్లు, ఏడు డివిజన్‌లలో కొన్ని డివిజన్‌ల నాయకులు పాల్గొన్నారు మాగంటి గోపినాథ్ ఆత్మ కు శాంతి కలగాలని కోరుకుంటూ వారి పేరు మీద జ్ఞాపికలను ఈ కార్య క్రమానికి వచ్చిన మహిళలు అందరికీ మాగంటి వజ్రనాథ్,వారి తల్లితో కలిసి కూతురు అనూష మాగంటి సమక్షం లో అందచేశారు అనంతరం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో మాగంటి వజ్రనాథ్ తల్లి మహానంద కుమారితో కలిసి ప్రారంభించారు మాగంటి వజ్రనాథ్ మాట్లాడుతూ తన అన్నతో నియోజక వర్గంలో నీ ఏడు డివిజన్ ల లో తిరిగినని, వారి ఆశయాలను కొనసాగిస్తాను అని అన్నారు డివిజన్ లోని సమస్యలను తన దృష్టికి తీసుకొని వస్తె సంబంధిత అధికారులకు చెప్పి అధికారులచే పరిష్కరింపచేసేల కృషి చేస్తాను అని, అన్నారు

# అనుమానాస్పద వ్యక్తి మృత దేహం లభ్యం

## దర్యాప్తు చేస్తున్న జూబ్లిహిల్స్ పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ గాంధీ రాజు

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



పెట్రో కార్ 3 (జూబ్లిహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో) జూలై 6 (2025) విధులు నిర్వర్తిస్తున్న ప్రసన్న కుమార్(పి సి 8750)కి, అదే రోజు సాయంత్రం 100 (కంట్రోల్ రూమ్)నుండి సాయంత్రం 4 గంటలకు ఫోన్ వచ్చిన సమాచారం ప్రకారం అనుమానాస్పద వ్యక్తి మృత దేహం ఉంది అని. వెంటనే వారు చెప్పిన చిరునామా( రోడ్ నెంబర్ ,36,ముగ్ధ సిల్క్ సమీపం లో,పిల్లర్ నంబర్ సి 1684)కి ఎ ఎస్ ఐ గాంధీ రాజు తో కలిసి వెళ్ళి ఆ వ్యక్తి మృత దేహాన్ని పరిశీలించగా సుమారు 35 నుండి 40 ఏళ్ళ వయసు ఉన్నట్టు గుర్తించి, మల్టీ కలర్ చెక్ షర్టు, బూడిద రంగు ప్యాంట్ ధరించాడు అని తెలిపి,చుట్టూ పక్కల ఉన్న వారిని విచారించారు ఎవ్వరు మాకు తెలియదు అని సమాధానం ఇచ్చారు జూబ్లిహిల్స్ పోలీస్ స్టేషన్ లో అనుమానస్పద వ్యక్తి మృత దేహం లభ్యం కేసు కింద క్రైమ్ నంబర్ 455/2025,యూ/ఎస్ 194 బి ఎన్ ఎస్ ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఎ ఎస్ ఐ గాంధీ రాజు. ఆయన మాట్లాడుతూ ఈ వ్యక్తి మృత దేహాన్ని ఎవ్వరైనా గుర్తు పడితే జూబ్లిహిల్స్ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712661278 కి గాని ,నా సెల్ నెంబర్ 8712568901( గాంధీ రాజు) కి కాల్ చేయాలని కోరారు.

# చెక్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వనం శ్రీనివాస్ యాదవ్..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :




రాబోయే బోనాల పండుగ సందర్భంగా ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ గారి ఆదేశాల మేరకు డివిజన్ లోని దేవాలయ అభివృద్ధి కమిటీ వారికి సోమాజిగూడ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ చెక్ ల పంపిణీ కార్య క్రమం లో పాల్గొని వారి చేతుల మీదుగా చెక్ లను పంపిణీ చేసారు ఆయన మాట్లాడుతూ సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీతా శ్రీనివాస్ యాదవ్ సూచనల మేరకు ఈ కార్య క్రమం లో పాల్గొన్నాను అని అన్నారు ఈ కార్య క్రమం బుధవారం జరిగింది.

